# ఎస్సీ గురుకులాల్లో

# 5,349 పోస్టులు

**4,616 బోధన, బోధనేతర.. 733 ఔట్‌సోర్సింగ్.. ఆర్థిక శాఖ ఆమోదం**

హైదరాబాద్, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది నుంచి కేజీ టు పీజీ పథకం కింద 250 గురుకులాలను ప్రారంభించే దిశగా తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీతో కేజీ టు పీజీ పథకాన్ని ప్రారంభిస్తామని అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈమేరకు సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 5,349 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ ఆమోదించింది. 103 గురుకుల పాఠశాలలు, 30 డిగ్రీ గురుకులాల్లో 4,616 బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను డైరెక్ట్

### ఎస్సీ గురుకులాల్లో

# 5,349 పోస్టులు

**(మొదటి పేజీ తరువాయి)**

రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన, మిగతా 733 బోధనేతర సిబ్బంది పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీచేస్తారు. ఈమేరకు బుధవారం ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.శివశంకర్ జీవో జారీ చేశారు. 4616ఖాళీల్లో 2,205 పోస్టులను ఈ విద్యాసంవత్సరంలో, 905 పోస్టులను 2017-18లో, 1506 పోస్టులను 2018-19లో భర్తీచేస్తారు. 733 పోస్టుల్లో 437 ఈ విద్యాసంవత్సరం, 30 పోస్టులను 2017-18లో, 266 పోస్టులను 2017-18లో భర్తీ చేయడానికి అనుమతినిచ్చారు.

**పోస్టులు**

| గురుకుల పాఠశాలల్లో | | డిగ్రీ గురుకులాల్లో | |
|---|---|---|---|
| ప్రిన్సిపాల్ | 103 | ప్రిన్సిపాల్ | 30 |
| జేఎల్స్ | 721 | డీఎల్స్ | 1080 |
| పీజీటీ | 721 | లైబ్రేరియన్ | 30 |
| టీజీటీ | 927 | పీడీ | 30 |
| పీఈటీ | 103 | సూపరింటెండెంట్ | 30 |
| పీడీ | 103 | హెల్త్ సూపర్‌వైజర్ | 30 |
| లైబ్రేరియన్ | 103 | సీనియర్ అసిస్టెంట్ | 30 |
| స్టాఫ్ నర్స్ | 103 | ల్యాబ్ అసిస్టెంట్ | 120 |
| క్రాఫ్/ఆర్ట్‌టీచర్ | 103 | కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్ | 60 |
| సీనియర్ అసిస్టెంట్ | 103 | అసిస్టెంట్ లైబ్రేరియన్ | 30 |
| స్టోర్ కీపర్ | 30 | | |

**గురుకుల ప్రధాన కార్యాలయంలో**

| | |
|---|---|
| అదనపు కార్యదర్శి | 2 |
| డిప్యూటీ సెక్రటరీ | 6 |
| ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ | 1 |
| అసిస్టెంట్ సెక్రటరీ | 4 |
| అసిస్టెంట్ సెక్రటరీ(ఆడిట్) | 1 |
| సూపరింటెండెంట్ | 5 |
| జేఏసీటీ | 7 |
| ఆఫీస్ సబార్డినేట్స్(ఔట్‌సోర్సింగ్) | 8 |

**ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన..**

| గురుకుల పాఠశాలల్లో | | డిగ్రీ గురుకులాల్లో | |
|---|---|---|---|
| ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్ | 103 | జూనియర్‌అసిస్టెంట్స్/డీఈవో | 30 |
| జూనియర్‌అసిస్టెంట్/డేటా ఎంట్రీ | 103 | హెర్బేరియమ్, మ్యూజియం కీపర్ | 30 |
| ఆఫీస్ సబార్డినేట్ | 103 | రికార్డ్ అసిస్టెంట్ | 30 |
| ల్యాబ్ అటెండర్ | 206 | ఆఫీస్ సబార్డినేట్ | 120 |